# GENDER DISCRIMINATION

Yarramsetty Jagan Mohan Rao
Ph:9490880543

<u>స్త్రీల పట్ల వివక్ష</u>

1. <u>భ్రూణ హత్యలు(abortions):</u> మన దేశంలో PC&PNDT ACT అమలవుతునప్పటికీ సం::నికి 5 లక్షలు పైన – (ఇంగ్లండులో పుట్టే బాల బాలికల నిష్పత్తి నార్మల్ రేంజి – ప్రతి 100 మంది బాలికలకు 103 to 107 బాలుర సంఖ్య ఉండవచ్చు) అంతకంటే ఎక్కువ గ్యాప్ ఉంటే భ్రూణ హత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని అర్ధం.
   1991, 2001, 2011 లలో గణాంకాలు – గ్రామాలలో కంటే పట్టణాలలో ఈ తేడా ఎక్కువని, రాష్ట్రాలలో జమ్ము-కాశ్మీర్, మరియు హర్యానాలో ఈ తేడాలు ఎక్కువని సూచిస్తున్నాయి.
2. <u>వేతనాలలో వ్యత్యాసం:</u> మగవాడి వేతనంలో 1/3 వంతు స్త్రీలకు అందుతుంది (ప్రైవేట్ రంగంలో).
3. <u>ఆటల్లో పారితోషికాలు:</u> ఒక్క టెన్నిస్ తప్ప మిగిలిన అన్ని ఆటలలోనూ పారితోషికాలు. సౌకర్యాలు విషయంలో స్త్రీ, పురుషులకు చాలా తేడాలు ఉన్నాయి..
4. <u>బాల్య వివాహాలు –</u>A P లో గత 5 సం::లకు 1,75,000జరిగినాయి. -- Top Rank క్రిష్ణా – 20,600
5. <u>గృహహింసకు గురి అవుతున్న వారు –</u>India లో – 55% మహిళలు/
   T.N. లో 44%/ కర్నాటక లో 20%/ A.P. లో 32%
6. <u>వ్యభిచార వృత్తిలో</u>A.P.లోనే 1,40,000 మంది (Top లో) ఉన్నారు – కర్నాటకలో 86,000/ మహారాష్ట్రలో 86000/ T.N. లో 44,000/ W.B. లో 31,000
7. <u>యాసిడ్ దాడులు:</u> ఇండియాలో –2016లో 50 సంఘటనలు , 2017లో 21 జరిగాయి. --- 1999నుండి 2016 వరకు – 3712 సంఘటనలు జరిగినట్లుగా రికార్డులు చెపుతున్నాయి.
8. <u>రేప్ కేసులు:</u> 2012 లో సుమారు 25,000 మంది మహిళలు రేప్‌కు గురయినారు.ఆ సంఘటనలలో 98% నిందితులు, బాధితులకు పరిచయమున్నవారే.
9. <u>వరకట్న చావులు:</u> 2013,14,15 లలో సుమారు 25,000మంది మహిళలు చనిపోయారు. అంటే సగటున గంటకు ఒకరన్నమాట.
10. <u>మహిళా రిజర్వేషన్ బిల్లు</u> రాజ్య సభలో పాసయింది. లోక్ సభలో పాస్ కాలేదు.
11. <u>తెలంగాణాలో కనీసం</u> ఒక్క మహిళా మంత్రి కూడా లేరు.
12. మసీదులలోకి, బౌద్ధారామాలల్లోనికీ మహిళలకు ప్రవేశం అసలే లేదు. శబరిమలై లోకి 10 సం::ముల నుంచి 50 సం::ల లోపు వయసులో ఉన్న వారికి ప్రవేశం లేదు.
13. <u>రాజకీయ అధికారంలో</u> వివక్ష ఎక్కువగా ఉంది. ఉదా::కు మన లోక్ సభలో ఉన్న మొత్తం 543 మంది సభ్యులలో, కేవలం 64 మంది మహిళలు మాత్రమే(11.8%) మరియు రాజ్య సభలో మొత్తం 245 మంది సభ్యులకుకేవలం 27 మంది మహిళలు మాత్రమే(11%) ఉన్నారు. కానీ ఈ విషయంలో పాకిస్థాన్ 20.6% తోనూ, బంగ్లాదేశ్ 20.3% తోనూ మన దేశం కంటేనూ ముందుండటం గమనార్హం. అంతే కాక మొత్తం 193 దేశాలలో మన దేశం 148వ స్థానంలో ఉంది. ప్రపంచంలోని మహిళా మంత్రుల సంఖ్య విషయంలోనూ మన దేశం 88 వ స్థానంలో మాత్రమే ఉంది.

## స్త్రీ పతివ్రతగా ఉండాలి

**మనుధర్మ శాస్త్రము – పంచమ అధ్యాయం – 8:**

1. భర్త దురాచార వంతుడైననూ, అన్య స్త్రీ లోలుడైననూ, సద్గుణము లేని వాడైననూ, పతివ్రతా స్త్రీ వానిని దైవముగా పూజింప వలయును.
2. భర్త గతించిన పిదప పరిశుద్ధమైన నీరు, దుంపలు, ఫలములు, లేత చిగుళ్ళ లాంటి స్వల్పాహారములచే కాలము గడపవలయును. కాని కామేచ్ఛ చేత మరియొక పురుషుని పేరు తలవరాదు.
3. నికృష్టుడైనా తన భర్తను విడచి ఉత్కృష్టుడగు మరియొకనిని, ఏ స్త్రీ పొందరాదు.
4. విశాల: కామవృత్తోవా గుణైర్వా పరివర్జిత:
   ఉపచర్య: స్త్రీయా స్వాధ్వా సతతం దేవత్సతి:

తా॥ భర్త ఎంత శీలరహితుడయినను, కామ ప్రవృత్తి కలవాడయినను, ఏ సద్గుణములు లేని వాడయినను, భార్య అతనిని దేవునిగాభావించి పూజించవలెను.

5. రాజులు యోచించు చోట, పండితుల సభలలో స్త్రీలు పాల్గొన రాదు

**`కావ్య శేఖర'–కావ్యం – పద్య రూపకం:** కొన్ని 9వ తరగతి బాలికల పాఠ్య పుస్తకంలో ఉన్నాయి.

**సింహళ దేశపు బ్రాహ్మణుడు తన కూతురు వివాహ సమయాన చేసిన హిత బోధ:**

- నీ భర్త అనుమతి లేకుండా నీవు ఇల్లు విడిచి పోరాదు. వీధిలో నడిచేటప్పుడు చక చకా అడుగులు వేయ వద్దు. ఆపాద మస్తకం నిండుగా ఉచిత రీతిలో వస్త్ర ధారణ చేయాలి.
- నీ భర్తకు, అత్తమామలకు, అతని బంధువులకు, కులదాసీలా సేవ చేయాలి.
- నీ ఇంటిని, తోటను ప్రతి దినము ఊడ్చి శుభ్రంగా వుంచుము.
- నీ భర్త ఊరి నుండి తిరిగివచ్చినప్పుడు అతనికి సంతోషముతో స్వాగతమిమ్ము. అతనికి పాద ప్రక్షాళన చెయ్యి. ఆ పనిని దాస దాసీ జనాలకు అప్పగించ వద్దు.
- ఒక వేళ నీ భర్త తన ప్రేమను ఒరులపై ప్రసరింపచేసినచో ఆయనతో ఈ సంగతి మాట్లాడవద్దు.
- నీ చింతకు ప్రతీకగా నీ కన్నీటిధార మాత్రమే మిగిలిపోవాలి.
- ఆహార విషయంగా నీ భర్త యిష్టా యిష్టాలను గమనించి, ఆయన తృప్తి పొందేటట్లు తల్లిలా వడ్డించుము.
- రంగు, రంగుల పట్టు వస్త్రములు ధరించి, సొమ్ములు పెట్టుకుని, అలంకరించుకుని, సుగంధ ద్రవ్యములు మేన నలముకుని దేవతా స్త్రీ వలె సౌందర్యముతో విలసిల్లుతూ భర్తదరి చేరవలెను.
- ఇంట్లో అందరికన్నా చివరి మనిషిగా నిద్రించుము. అందరికన్నా ముందుగా మేల్కొనుము. భర్త నిద్ర లేచేటప్పటికి నీవు అతని చెంత ఉండవలెను.
- నీ భర్తనీపై ఆగ్రహించినా, ఉదాసీనత ప్రదర్శించినా, దయను, క్షమను ప్రదర్శించాలి కాని అతనితో పరుషంగా మాట్లాడకు.
- నీ సుఖం కోసం నీ భర్త కాక మరెవ్వరినీ ఆశ్రయించవద్దు.
- వీధి వాకిట నిలబడి కాని, తోటలలో విహరిస్తూ కానీ, ఇంటి పనులను సోమరితనంతో నిర్లక్ష్యం చేస్తూ కాని కాలాన్ని వృధా చేయకు.
- నీ ఇంటి సామానులను భద్రంగా కాపాడుము. నీ భర్త అనుమతిలేనిదే ఏ వస్తువులను – ఎవ్వరికీ – కనీసం నీ సంతానానికి కూడా– ఇవ్వతగదు.

ఇలాంటి నీతులతో, వారి వారి సంప్రదాయాలను బట్టి కొద్ది తేడాలతో అన్నీ కాలాలలోను ఆడవారికి `బ్రెయిన్ వాష్'చేయబడింది.

**బృహస్పతి IV 1.32 :**

- ➢ భార్య భర్త కన్నా తక్కువ ఎత్తుగల పీఠంపై కూర్చోవాలి
- ➢ భర్త గ్రామాంతరం వెళితే భార్య మురికి వస్త్రాలు ధరించాలి.

**వేద వ్యాస స్మృతి II – 52:**

- o భర్త గ్రామాంతరం వెళ్తే – ఆమె ముఖం పాలిపోయి ఉండాలి. బాధగా కనపడాలి. పూర్తిగా భోజనం చేయరాదు. దేహాన్ని కృశింప చేయాలి.

**స్కంద పురాణం: 7వ అధ్యాయం:**

- ▪ ఆమె దండింపబడినా పెద్దగా విలపింపరాదు. చిరునవ్వు నవ్వాలి.

**పద్మ పురాణం అధ్యాయం 47, శ్లోకం – 55:**

- కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ, రూపేషు లక్ష్మీ, క్షమయా ధరిత్రి।
  భోజ్యేషు మాతా, శయనేషు రంభా, షట్కర్మ నిష్టా కుల ధర్మ పత్నీ ॥
  **ఇలాంటి వాక్యం స్త్రీకి అనుకూలంగా ఎవరికైనా,**ఎక్కడైనా తట్టిందిందా! దివిటీలు వేసి వెతికినా కన్పించదు.

**శతపధ బ్రాహ్మణం :III 2,3,6:**

సుందరాకారుడై, సంగీత నాట్య శాస్త్రాలలో ప్రవీణుడైన పురుషుడు స్త్రీని తేలికగా లోబరచుకోవచ్చును.

**కుమారీ శతకం:** (పక్కి వెంకట నర్సయ్య) alias అప్పుల నర్సయ్య

1. తిట్టినం దిట్టుక కొట్టిన గొట్టక కోపించెనేని గోపింపక నీ
   పుట్టినింటికన్నాదము పెట్టిన ఇంటికి వన్నె పెట్టు కుమారీ!

2. జీవములు భర్త పద రా
   జీవములని చిత్తమును జింతించిన ల
   క్ష్మీ వల్లభు చరణంబుల
   సేవ లతాంగులకు నెమ్మి చేయ కుమారీ!

   తా॥ భర్త యొక్క పాదములే
   సర్వస్వమని తలంచి పూజించిన
   నారీమణికి శ్రీ విష్ణుమూర్తి చరణములను
   పూజించిన వారి ఫలము కంటె ఎక్కువ
   ఫలము లభించును

3. నోరెత్తి మాటలాడకు మారాడకు గోషపడిన మర్యాదలలో
   గోరింత తప్పి తిరుగకు మీరకుమీ యత్తపనుల మెలఁగు కుమారీ!

4. పతి భుజించిన పాత్రను
   మెతుకొక్కటియైన భార్య మెసంగుటకై తా
   హితమూనకున్న నది యొక
   సతియే కదుఁ బాపజాతి జగతి కుమారీ!

   తా॥ భర్త భుజించిన పాత్రలోని
   ఒక ఎంగిలి మెతుకైనను తినుటయందు
   పతివ్రతకే ప్రీతియుండును. అట్లు కాని
   యెడల ఆ స్త్రీని పాపాత్మురాలని,
   దుష్టురాలని ఈ లోకం నిందించును

## స్త్రీ పురుషుని ఆధీనంలోనే ఉండాలి.

**మనుధర్మ శాస్త్రం – 9-3:**

- ❖ పితా రక్షతి కౌమారే భర్తా రక్షతి యౌవ్వనే,

రక్షాన్తి వార్ధక్యే పుత్రా    న స్త్రీ స్వాతంత్ర్యమర్హాతి.

- పుస్తకం వనితా విత్తం    పరహస్తా గతమ్ గతమ్
  అధవా పునరాయాతి    జీర్ణం, భ్రష్టాచ, ఖండశ:

**శతపధ బ్రాహ్మణం:**

IX 5-1-9- స్త్రీలతో చెలిమి అనేది లేదు. వారి హృదయాలు క్రూరమైనవి

o **స్త్రీ, శూద్రుడూ, శునకం, కాకి** అసత్యానికి, పాపానికి, అంధకారానికి మారు పేర్లు

**స్త్రీలకు నిజాయితీ ఉండదు**

**సుమతీ శతకం: బద్దెన:**

1. కాదుసుమీ దుస్సంగతి
పోదు సుమీ కీర్తి కాంతా! పొందిన పిదపన్
వాదు సుమీ యప్పిచ్చుట
లేదు సుమీ సతుల వలపు! లేశము సుమతీ!

తా॥ దుర్జనుడితో స్నేహము వలదు.
ఒకసారి వచ్చిన కీర్తి పోదు
అప్పిస్తే తగవు తెచ్చుకున్నట్లే
స్త్రీలకడ ప్రేమ కొద్దిగా కూడా ఉండదు.

2. అల్లుని మంచి తనంబును
గొల్లని సాహిత్య విద్య, కోమలి నిజమున్
బొల్లున దంచిన బియ్యము,
దల్లని కాకులును లేవు! మహిలో సుమతీ

చింతింపకు కడచిన పని
కాంతులు వలతురని నమ్మ కెంతయు మదిలో
నంత:పుర కాంతలతోమంతనములు
మానుమిదియె మతముర సుమతీ

3. కోమలి విశ్వాసంబును
బాములతో జెలిమి యన్య భామల వలపున్
వేముల తియ్యందనంబును
భూమీశుల నమ్మికలు బొంకుర సుమతీ

**స్త్రీలకు ధనాశ ఎక్కువ**

గడనగల మగని జూచిన
నడుగడుగున మడుగులిడుదు రతివలు తమలో
గడనుడుగు మగని చూచిన
నడుపీనుగు వచ్చెననుచు నగుదురు సుమతీ

- ఆపద గల వేళ నరసి బంధువు జూడుభయము వేళ జూడు బంటుతనము
పేద వేళ జూడు పెండ్లాము గుణమును విశ్వదాభిరామ వినురవేమ
- ఆపద మిత్ర పరీక్షాశూర పరీక్షా రణాంగణే భవతి
వినయ వంశ పరీక్షా స్త్రీయ: పరీక్షాతు నిర్ధనే పుంసి॥

**స్త్రీకి కాముకత్వం(Nimphomania ) ఎక్కువంటూ సాహిత్య సృష్టి**

1. **పద్మపురాణం: (సృష్టికాండం**

"అనువైన ప్రదేశమూ, అవకాశము, ఆశ్రయమూ లేనందువలన మాత్రమే స్త్రీ గుణవంతురాలుగా ఉంటున్నది"

➢ పురుషాణా మభావేన <u>సర్వోనార్య: పతివ్రతా:</u> -తా॥పురుషులు తారసిల్ల నంత వరకే, అందరు స్త్రీలు శీలవంతులు

➢ వృద్ధ నారీ పతివ్రతా

2. **మనుధర్మ శాస్త్రం: XI– 17 :**

"స్త్రీలకు శయనం మీద, పదవి మీద, ఆభరణముల మీద, అపరిశుద్ధ కాంక్షలమీద మోజు జాస్తి. వారు క్రోధాన్ని, నిజాయితీ లేమిని,దుష్ట ప్రవృత్తిని, దుర్మార్గపు నడతను కలిగి వుంటారు"

<u>IX 14, 15:</u> స్త్రీలు భోగలాలసులు, చపలచిత్తులు, ప్రేమరహితులు; పర పురుషుడు అందగాడైనా, అనాకారియైనా వారికి బాధ లేదు. పురుషుడైతే చాలు. భర్తను ద్వేషించి అతని పంచను జేరతారు.

3. **మహాభారతం – అనుశాసన పర్వం:**

**40:4 --** ` స్త్రీయే పాపానికి మూలం'–భీష్ముడు, యుధిష్టరునితో చెప్తాడు.

**19:93—**"లక్షమంది స్త్రీలలో ఒక్క పతివ్రత ఉంటుంది."

**38:16:** -- "స్త్రీలను అదుపులో పెట్టలేము. పురుషులు వారి వెంట పడటంలేదు. కనుకను, తరువాత చుట్టూ పరిచారకుల చేత పరివేష్టించబడి యుండటం వలననూ వారు భర్తలకు కట్టుబడి ఉంటున్నారు.

**48 – 37, 38:**"మగవానిని ప్రలోభ పరచుటయే స్త్రీ నైజం. పండితుడయినా, పామరుడైనా మగవానిని ప్రక్కదారిని పట్టిస్తారు"

**XIII 73 : 17:** "స్త్రీల కాముకత్వం తీవ్రమైనది. కామతృష్ణతో వారు ఎంత నికృష్ట పురుషునితో నయినా సంగమిస్తారు.

➢ అంత:పుర స్త్రీలకు కొజ్జాలను కాపలా పెట్టటంలో ఉన్న ఉద్దేశ్యం యిదే. ఇనుప కచ్చడాలను కూడా వాడేవారు.

## వివాహ వ్యవస్థ

**మంచి:** స్త్రీ పురుషులు, భార్యా భర్తలుగా ఉండడం
వారు ఒక కుటుంబముగా కలిసి ఉండటం
పిల్లలకు వారి తల్లిదండ్రులుగా ఉండటం
3 తరాల పరిరక్షణకు ఆటంకం లేకుండా ఉండడం

**చెడు:**

1. స్త్రీకి యింటి పనీ. పురుషునికీ బైట పనీ అనే శ్రమ విభజన ఉండడం. దీనివల్ల స్త్రీ తన పోషణ కోసం పురుషుని మీద ఆధారపడి వుండటం
2. భార్యాబిడ్డలల్ని పోషించేది పురుషుడే కాబట్టి, వారి మీద అతను యజమానిగా ఉండడం. దాని వల్ల స్త్రీకి బానిస స్థితి ఏర్పడటం.
3. పురుషుడికి భార్యతోనే కాక, ఇతర స్త్రీలతో కూడా సంబంధాలు పెట్టుకొనే హక్కు ఉండడం. అది చట్ట విరుద్ధమైనా సమాజం తప్పు పట్టక పోవడం.

**మాంగల్య ధారణ:** మాంగల్యం తంతునానేన మమ జీవన హేతునా
కంఠే బద్నామి శుభగే త్వం జీవ శరదశ్శతం
తా:: ఓ సౌభాగ్యవతీ! నా జీవితానికి కారణభూతమైన ఈ మాంగల్యాన్ని నీ మెడలో కడుతున్నాను. దీన్ని ధరించిన నీవు నూరేళ్ళు జీవించు.

**పాణి గ్రహణం:** సోమ: ప్రధమో వివిధే గంధర్వో వివిధ ఉత్తర:
తృతీయో అగ్నిష్టే పతి స్తురీయస్తే మనుష్యజా:
తా:: ఓ చిన్నదానా! చంద్రుడు ముందుగా నిన్ను వరించాడు. ఆ పైన గంధర్వుడు నిన్ను వరించాడు. ఆ తర్వాత అగ్ని నిన్ను వరించి మూడవ భర్త అయ్యాడు. మనుషునిగా నేను నీకు నాలుగో భర్తయ్యాను.

## వరకట్న సమస్య

1. కన్నవారి నుండి అన్నియు తెమ్మని తన్నుచుండు మగడు దున్నపోతు
తన్నుకెదురు తన్ను తగు శాస్తి కానీపు నార్లవారి మాట నవయుగాల బాట

2. బ్రతుకులోన సగము పంచిపెట్టగ పెండ్లి అందుకొనగ కాదు ఆస్తి కొంత
ఆస్తి కొరకు పెండ్లి అధమాధమ్మురా నార్లవారి మాట నవయుగాల బాట
3. ఉత్తమం స్వార్జితం విత్తం -- మద్యమం పిత్రార్జితమ్
అధమం భ్రాతృ విత్తంచ -- స్త్రీ విత్త మధమాధమమ్

## కట్నం తీసుకోవడానికి లేదా ఇవ్వడానికి చూపిస్తున్న కారణాలు

- తండ్రుల ఆస్తుల మీద ఆశలు పెట్టుకొనే మగ పిల్లలూ, తండ్రులు ఇచ్చే కట్నాలతో భర్తల్ని సంపాయించవలసిన ఆడపిల్లలూ, స్వంత నిర్ణయం చేసుకోలేరు.
- కూతుళ్ళకు పెళ్ళి చేయాలంటే, కొడుకులకు కట్నం అడగాలిగా.
- నిరుద్యోగ పరిస్థితి వల్ల, కట్నం మీద ఆధారపడే మగవారు పెరిగిపోతున్నారు.
- స్త్రీలకు కూడా ఉపాధి మార్గాలు తగ్గిపోతుండడంతో, ఎంతో కొంత కట్నమిచ్చి తమను పోషించే యజమానుల్ని వెతుక్కోవలసి వస్తుంది.
- మార్కెట్లోని విలాస వస్తువులను కొనుక్కునే శక్తి లేని పురుషులు, వీటిని పెళ్ళి ద్వారా సంపాదించాలని చూస్తున్నారు.

1. Q. సమానత్వం ఎలా సిద్ధిస్తుంది?
Ans.: పురుషుడు తన `ఆధిక్యత'వదులుకోవాలి. స్త్రీ తన లొంగు బాటుతనాన్ని వదులుకోవాలి. ఇద్దరూ `సమానత్వం'అనే లక్షణం దిశగా సాగాలి, ప్రవర్తించాలి.
2. <u>కట్నం - స్త్రీ పురుషుల మధ్య సమానత్వ సూత్ర ఉల్లంఘనేనా?</u>
<u>Ans.:</u> ఇద్దరు మనుషుల మధ్య సహజీవన సంబంధం ఏర్పరచటానికి, ఒకరు ఇంకొకరికి డబ్బు ఇవ్వవలసి వస్తే అది సమానత్వానికి ఉల్లంఘనే. అయితే కట్నం కాకుండా పెళ్ళి జరిగినంత మాత్రాన, ఆ సమానత్వం వచ్చినట్లు కాదు. సమానత్వం వేపుగా అది ఒక చిన్న అడుగు మాత్రమే. అలాంటి ఎన్నో అడుగులతోనే సమానత్వం వస్తుంది.బయట పని చేస్తూనే, ఇంటి పని అంతా చెయ్యడం అంటే, పురుషుని కన్నా ఎక్కువ పని చేస్తున్నట్లు అర్థం. దీనికి పరిష్కారం, ఆ స్త్రీ బయటపని వదులుకొని ఇంటి పనికే పరిమితమవడం కాదు. పురుషుడు కూడా ఇంటి పనుల్లో భాగం పంచుకోవడమే పరిష్కారం.

కట్నం సమస్యకి ఒక పక్క `స్వంత ఆస్తి'పరిస్థితి తోటి, ఇంకో పక్క స్త్రీల బానిసత్వ పరిస్థితి తోటి సంబంధం ఉంది. అది భార్యా భర్తల సంబంధాన్ని `డబ్బు'సంబంధంగా చేస్తుంది.

**<u>కట్నం తీసుకోక పోతే అది పురుషుడి సంస్కార భావాలకు, కట్నం ఇవ్వకుండానే పెళ్ళి అనేది స్త్రీ ఆత్మగౌరవానికి నిదర్శనాలు.</u>**

3. **కట్నం** రూపంగా కాక ఆడపిల్లలకు తల్లిదండ్రులు ఏం ఇస్తారు?
   **కట్నంగా ఇస్తే అది భర్తకు, ఆస్తిగా ఇస్తే అది ఆడపిల్లలకు స్వంతం.**
4. **<u>కట్నం – ఆడపిల్ల వేపు వారికి భారం కాకపోతే?</u>**

**<u>Ans.</u>** వరకట్న సమస్యని చూడవలసింది ఇచ్చే వాళ్ళకు భారం అవుతుందనే దృష్టితో కాదు. దానివల్ల స్త్రీలకు అవమాన మవుతుందనే దృష్టితో చూడాలి.

ఇవన్నీ `వరకట్న'సమస్యకు కారణమైనా ఇది తీవ్రమై, కొత్త సమస్య పుట్టుకొచ్చింది. అది కట్నాల కోసం భార్యల్ని హత్య చేసే స్థాయికి చేరింది. భర్తలు, భార్యల్ని చంపేసి మళ్ళీ పెళ్ళిళ్ళ ద్వారా మళ్ళీ కట్నాలు సంపాయించే స్థాయికి చేరిపోయారు.

**<u>పరిష్కారాలు:</u>** శాశ్వత పరిష్కారాలు లేవు. (పెట్టుబడిదారి విధానంలోని స్వంత ఆస్తి పోవాలి)

1. కట్నాన్ని డిమాండ్ చేసే వ్యక్తుల్ని ఆడపిల్లలు పెళ్ళి చేసుకోవటానికి ఇష్ట పడకూడదు. పట్టుదలగా ఉండాలి.
2. తల్లిదండ్రులు ప్రేమ పెళ్ళిళ్ళను ప్రోత్సహించాలి. కుల మతాలకు అతీతంగా వివాహాలను జరిపించాలి.
3. కట్నంగా ఏమి ఇచ్చినా ఆడపిల్ల పేరనే ఉండేటట్లు చూడాలి.
4. పెద్ద పెద్ద ఉద్యోగాలు, ఆస్తులుగల పెళ్ళికొడుకులు కావాలనే దృష్టిని తల్లిదండ్రులు, ఆడపిల్లలూ మార్చుకోవాలి. డబ్బు-హోదాలకంటే మంచి అలవాట్లు, సంస్కార భావాలు కల వ్యక్తులకు ఎక్కువ విలువ ఇవ్వటం నేర్చుకోవాలి.
5. ఆడ పిల్లలకు పెళ్ళి చేసి `మా బాధ్యత తీరిపోయింది'అని తల్లిదండ్రులు అనుకోకూడదు.
6. డబ్బు కోసమో, ఇతర కానుకల కోసమో పీడిస్తున్నారని తెలిసినప్పుడు, `పరువు' `మర్యాద'అని వెనకాడకుండా, అమ్మాయిని వెనక్కి తెచ్చేయాలి.
7. వర కట్నాల మరణాలు విచారించటానికి ప్రత్యేక కోర్టులు ఉండాలి.
8. రెండో పెళ్ళి చేసుకోవటానికి భార్య దొరకడం అసాధ్యమయ్యే పరిస్థితులు కల్పించాలి.
9. వరకట్న సమస్య మీదే పనిచేయడానికి ప్రత్యేక ప్రజా సంఘాలు ఉండాలి.
10. ఏ ప్రజా సంఘమైనా తమ బోధనాంశాలలో "వరకట్న వ్యతిరేకత" కూడా ఉండేటట్లు చూడాలి.

**<u>పురుషాధిపత్యానికి పరాకాష్ఠ: పరశురామావతారం</u>**

తల్లియనక చంపె ఎల్ల రాజుల చంపె
గర్భవతుల చంపె కరుణ చంపె
చంపి చంపి వెలసె సర్వేశ్వరుడుండగా

## స్త్రీని sexual object గా చూడటం

పురాణాలలో దేవతాస్తోత్రలలో:

1. కమలాకుచ చూచుక కుంకుమతో -- నియతారుణి తాతుల నీలతనో
   కమలాయత లోచన లోకపతే -- విజయీభవ వేంకట శైలపతే.

తా॥ లక్ష్మీ దేవి చనుమొనల యందున్న కుంకుమ పూరంగువల్ల అంతటాఎర్రగా
చేయబడ్డ సాటిలేని నల్లని శరీరం కలవాడా, తామర రేకుల వంటి
విశాలమైన కన్నులు కలవాడా, జగన్నాయకుడా, వేంకటా చలపతీ
జయించే స్వభావం కలవాడవు కమ్ము

2. కందర్ప దర్ప హరసుందర దివ్య మూర్తి -- కాంతాకుచాంబురుహ కుట్మల లోల దృష్టే
   కళ్యాణ నిర్మల గుణాకర దివ్యకీర్తి -- శ్రీ వేంకటా చలపతీ తవ సుప్రభాతమ్

తా॥ మన్మధుడి గర్వాన్ని హరించగల అందమైన ఆకారం కలవాడా,
ప్రియురాలి తామర మొగ్గలవంటి చన్నుల మీద ఆసక్తితో చూపులు పెట్టిన వాడా,
శుభాన్ని కలిగించే మంచి గుణాలకు నిలయమైన వాడా, గొప్ప కీర్తి కలవాడా
వెంకటా చలపతీ నీకు సుప్రభాతమగుగాక

**సినిమాలలో Item Songs:**

కధనంతో, సందర్భంతో సంబంధం ఏమీ లేనప్పటికీ, ఒక Item song పెట్టి సినిమాలకు యువతను రప్పించుకుంటున్నారు.

1. అ అంటే అమలాపురం, ఇ అంటే ఇచ్ఛాపురం
2. ఇప్పటికింకా నా వయసు నిండా పదహారే
3. చోళీకే పీఛే క్యా హై

నాటకాలలో -- స్త్రీ పట్ల ద్వంద్వార్థాల డైలాగులు
`చింతామణి' లో సుబ్బిశెట్టి పాత్ర

## <u>బాల్య వివాహాల నిరోధక చట్టం – 2006</u>

ఈ చట్టంలో సెక్షను 2(ఎ) ప్రకారం, బాలుడు అంటే `21'సంllనిండని, బాలిక అంటే `18' సంllనిండని వారు అనాలి.
సె.2(బి) ప్రకారం `బాల్య వివాహం అంటే మైనర్ బాలిక మరియు బాలుడు మధ్య జరిగేది.
**<u>చారిత్రక</u> <u>నేపధ్యం:</u>** మన దేశాల్లోనే కాక యూరపు దేశాలలోకూడా ఈ ఆచారం బాగా ఉంది. యూరపులో, మధ్య యుగంలో, సైనిక రాజకీయా కారణాల వల్ల 5 సంllల కన్యలకు వివాహాలు చేసినట్లు J.L.Davisఅనే పండితుడు తన " The short history of Women" అనే గ్రంధంలోవ్రాశాడు.
అట్లాగే F.J. ఫర్నివల్ తన 'child Marriage and Divorces"అనే పుస్తకంలో ఒక్కొక్కప్పుడు వివాహాలు 2, 3 సంllల వయస్సులో కూడా జరిగినట్లు వ్రాసాడు. అదే పుస్తకంలో వివాహాలు 9, 10 సం:: వయస్సులోనూ జరిగినట్లు వ్రాసాడు.
అట్లాగే Mulerపండితుడు తన "Family"అనే గ్రంధంలో "ఇంగ్లండులో ట్యూడర్ కాలంలో ఉన్నత వర్గాలలోని బాలికల వివాహం చాలా చిన్న వయస్సులో 4, 5 సం::ల వయసులో జరిగేది అని వ్రాస్తూ, రోమ్‌లో మాత్రం 10,12 సం::ల బాల బాలికలకు వివాహం చేసే వారని వ్రాసాడు. అంతే కాదు, బాలునికి 15 సం::లు,బాలికకు 12 సం::లు నిండిన తరువాత వివాహం చేస్తే ఆ నాడు చర్చి, సంఘము కూడా హేళన చేశాయట.
ఇక భారత దేశంలో అయితే,పెళ్ళికొడుకుని, పెళ్ళికూతుర్ని ఎత్తుకోగల వయసులో వారిని ఎత్తుకొని పెద్దవారు పెళ్ళి చేసేవారని చెపుతారు. ఈనాటికీ వివాహాలు జరుపుకునే సమయంలో కన్య తండ్రి చేత చెప్పించే మంత్రం
"అష్టవర్షాత్వియం కన్యా పుత్ర వత్పాలితా మయం
ఇదానీం తవ దాస్యామి దత్తాం స్నేహేన పాలయా"ll దాని అర్థం "పుత్రుడితో సమానంగా పెంచుకున్న ఎనిమిది సం::ల వయసుగల కన్యను నీకు అప్పగిస్తున్నాను. నా కుమార్తెను స్నేహ భావంతో ఏలుకోవాలి" అని
ఆపస్తంభ గృహ్య సూత్రాలు "అపూర్ణ దశ వర్షా కన్యా ముద్వహేత్" అని అంటున్నాయి. అంటే మొత్తం మీద 8-10 సం::రాల మధ్య పెళ్ళి జరిగి పోవాలని శాస్త్రాలు చెప్పేవన్న మాట.
కానీ తరువాత కాలంలో బ్రిటిష్ వారు తమ దేశంలోనూ, తమ వలస దేశాల్లోనూ వివాహ వయస్సును బాలికకు 12 సం::లకు పెంచుతూ చట్టం చేసారు. దానినే శారదా యాక్టు అని కూడా అంటారు. అదే బాల్య వివాహాల నిరోధక చట్టం-1929 (Child Marriage Restraint Act, 1929). ఆ నాటి లెక్కల ప్రకారం బాల వితంతువుల సంఖ్య సుమారు 43 లక్షలు. ఈ చట్టం 1st ఏప్రిల్, 1930 నుండి అమల్లోకి వచ్చింది. కానీ భారత దేశంలో ఆ రోజుల్లో, ఈ చట్టానికి బాగానే ప్రతిఘటన ఎదురైంది. "స్వరాజ్యం నా జన్మ హక్కు" అని నినదించిన స్వాతంత్ర్య సమరయోధుడు బాలగంగాధర్ తిలక్ కూడా 'బాల్య వివాహాలు జరుపుకునే హక్కు కోసం ఆంగ్లేయులపై 2 ఏళ్ళు పోరాటం జరిపాడు. అంతే కాకుండా ఈ చట్టాన్ని అతిక్రమించడానికి, బ్రిటిష్ భూభాగంలో లేకుండా, ఫ్రెంచి భూభాగంలోనేఉన్న "యానాం"కు తీసుకువెళ్లి బాల్య వివాహాలు చేసేవారు. అలా శిక్ష తప్పించుకోనేవారు. అయితే కొంత కాలం తరువాత యానాం భారత దేశంలో విలీనం అయింది. ఈ చట్టంలో స్వాతంత్ర్యానంతరం 1955 లో వధువుకు 15 సం::లు, వరునికి 18 సం::లుగా సవరణలు చేసారు. తిరిగి 1976 లో వధువుకు 18, వరునికి 21 గా సవరించారు. ఈ చట్టం జమ్ము-కాశ్మీర్ మినహా భారత దేశమంతట వర్తిస్తుంది.
ఈ చట్టం క్రింద జరిగిన నేరాన్ని ఫిర్యాదులు అవసరం లేకుండా పోలీసు వారే నేరుగా (SuoMoto) విచారణ చేసి కేసులు పెట్టవచ్చు. ఇట్టి బాల్య వివాహం జరపకుండా కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వులు కూడా ఇవ్వవచ్చు.
చట్టం నిషేధించినప్పటికీ కూడా దేశంలో వెనుకబడిన రాష్ట్రాలలో, మరియు మన రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో ముఖ్యముగా గిరిజనులు మరియు ముస్లిం కుటుంబాలలో బాల్య వివాహాలు జరుగుతున్న ఉదంతాలు వెలుగులోకి వస్తున్నాయి.

**స్త్రీలపై జరిగే నేరాలు/ శిక్షలు**

| IPC/crpc సెక్షను | నేర స్వభావం | శిక్ష |
|---|---|---|
| IPC304 B | **వరకట్నపు చావు** (Dowry death)<br><br>(a)\| 7 సం॥ లోపు (వివాహం జరిగిన) అసహజ మరణం అయినా<br>(b)\| కాలిన గాయాలు అయినా/ లేక ఇతర గాయాలు అయినా \|అసహజ మరణమైనా<br>(c)\|మరణానికి ముందు శారీరక/ మానసిక హింసకు గురిచేసినా | -- సెషన్స్ కోర్టు విచారణ<br>-- 7 సం॥ నుండి జీవిత ఖైదు వరకు |
| 306 | స్త్రీ మరణానికి/ ఆత్మహత్యకు ప్రోద్బలం చేస్తే (Abetment) | సెషన్స్ కోర్టు 10 సం॥ జైలు + జరిమానా |
| 420 | ఒక వ్యక్తి మరో వ్యక్తిని (ఒక పురుషుడు, ఒక స్త్రీని) మోసం చేస్తే | 7 సం॥లు జైలు శిక్ష + జరిమానా |
| 494 | ద్వితీయ వివాహానికి (జీవిత భాగస్వామి బతికుండగానే)<br>**మినహాయింపులు:** మొదటి వివాహాన్ని కోర్టు రద్దుచేసినప్పుడు/ మొదటి భాగస్వామి 7 సం॥వరకు కనబడకుండా పోతేను, మరియు జీవించి ఉన్నట్లు ఎటువంటి సమాచారం లేకుంటేనూ, కాబోయే భాగస్వామికి ఈ వాస్తవాలన్నీ ముందే తెలియ చేస్తేనూ | 7 సం॥లు జైలు శిక్ష + జరిమానా |
| 498 A | శారీరక/ మానసికంగా హింసిస్తే: భర్త/ అత్త మామలు / ఆడబిడ్డ, మరిది/ బంధువులు | 3 సం॥లు జైలు శిక్ష + జరిమానా |
| 509 | స్త్రీత్వమునకు అవమానం కలిగేటట్లు మాట్లాడినా, సైగలు చేసినా, ఏదైనా వస్తు ప్రదర్శన చేసినా -- | 1 సం॥లు జైలు శిక్ష / జరిమానా లేదారెండూ |
| 354 A | బలవంతపు శారీరక సంబంధంతో లైంగిక హింస, లేదా అటువంటి సంబంధం కొరకు వత్తిడి చేయడం, పదే పదే అభ్యర్ధన చేయడం, అశ్లీల చిత్రాల ప్రదర్శన, ద్వంద్వార్థాల/ బూతులు మాట్లాడటం -- | 3 సం॥లు జైలు శిక్ష / జరిమానా లేదారెండూ |
| 354B | దౌర్జన్యం, నేర పూరిత శక్తితో మహిళను వివస్త్రను చేయడం | 3 సం॥లు నుంచి 7 సం॥లు జైలు శిక్ష / జరిమానా లేదారెండూ |
| 354 C | **Voyeurism**రహస్యంగా లైంగిక చర్యలను గమనించి ఆనందించటం | మొదటిసారి ఏడాది నుండి 3 ఏళ్ళు<br>రెండు కంటే ఎక్కువ – 3 నుండి 7 ఏళ్ళు |
| 370 A | Trafficking 1. వ్యాపారిత బాల, బాలికల లేదా<br>2. వ్యాపారిత వ్యక్తి దోపిడి | (1) 5 నుండి 7 ఏళ్ళు జైలు + జరిమానా<br>(2) 3 నుండి జీవితాంతం జైలు + జరిమానా |
| 376 RAPE | **మానభంగం**<br>ప్రజా సేవకుడైనా/ పోలీసు అధికారైనా/ ఆసుపత్రి సిబ్బందైనా/ మహిళా సంరక్షకుడైనా/ఉపాధ్యాయుడైనా/ యజమానైనా/ సైనికుడైనా/సిబ్బందైనా | నేర తీవ్రతను బట్టి<br>ఏడేళ్ళ నుండి జీవితాంతం జైలు + జరిమానా<br>పదేళ్ళ నుండి జీవితాంతం జైలు + జరిమానా |
| 376 A | **మానభంగం చేసి,** గాయ పరచి మరణానికి కారణమైతే<br><br>లేదా నిరంతర అలైంగిక స్థితి కల్పించడం | 20 ఏళ్ళపాటు జైలు లేదా జీవితాంతం లేదా మరణ శిక్ష |
| B | ఎడబాటు కాలంలో భార్యతో భర్త సంభోగం | 2-7 ఏళ్ళ జైలు, జరిమానా |
| C | అధికారంతో లొంగదీసుకుని లైంగిక సంభోగంచేయడం | 5-10 ఏళ్ళ జైలు, జరిమానా |
| D | సామూహిక మానభంగం | 20 ఏళ్ళ కఠిన కారాగారం – జీవిత కాలం<br>అపరాధ రుసుం బాధితులకు చెల్లిస్తారు |
| E | అపరాధాలు పునరావృతంగా చేస్తే | జీవిత కాలపు జైలు / మరణ శిక్ష |
| 375 | నోరు, యోని, మూత్ర మార్గం లేదా మల విసర్జన ద్వారంలో ఏ మాత్రమైనా (అ) పురుషాంగాన్ని చొప్పించినా, ప్రయత్నించినా, ఇతరులతో అలా ఉండమని బలవంతం చేసినా (ట్) ఇతర శరీర భాగాల పట్ల అదే విధంగా ప్రవర్తించినా (క్) నోటితో ఆ విధంగా చేయ ప్రయత్నించినా<br>షరతులు: (1) ఆమె అంగీకారం లేకుండాలి. (2) భయపెట్టి చేసినా (3) మత్తులో ఉన్నప్పుడు (4) 18 ఏళ్ళలోపు అయినా (5) అసలు అంగీకారం తెలపలేని స్థితిలో ఉన్నప్పుడైనా | మానభంగం అవుతుంది |